# మూసిన కేతకి

**సుమిత్రాదేవి**



అప్పుడే మాధవి బండిలోంచి దిగింది.

"అమ్మా అక్కయ్యొచ్చిందో" అంటూ లోపల్లోకి పరుగెత్తింది, భారతి.

బండిలోని సామానంతా, లోపలికి నడ్చారు మాధవి, భారతి లిద్దరూనూ.

"అమ్మా! ప్రయాణం కులాసాగానే జరిగిందా?" అంది తల్లి అప్పుడే అరుగుమీదికి వస్తూ.

"బాగానే జరిగిందమ్మా!" అంటూ చంద్రం ఉండే గదివైపు చూసింది. ఆశించిన వి ఒకటీ రాలేదు అందులోంచి. "బావేడమ్మా?" అంది ఆవేళప్పుడు బావ ఇంట్లో ఉండడని తెలిసే కూడా.

"ఇప్పుడు వస్తాడేమోనమ్మా!... నువ్వు స్నానంచేసి కాళ్ళు కడుక్కో." అంది కూతురికి నీళ్ళు ఇస్తూ.

మాధవి చంద్రం గదివైపు దృష్టి సారించింది. అక్కడి నుంచి ఎలాంటి కదలిక లేదు. లేచి కాళ్ళు కడుక్కుంది.

మాధవికి ఉదుర్రు ఎక్కువయింది. గబగబా కాళ్ళు కడుక్కొని చంద్రం గదిలోకి వెళ్ళింది.

గది శూన్యం. ఏంటేక ఖాళీగా ఉండి బావురుమన్నట్లుగా ఉండిపోయింది ఎప్పుడూ కనిపించే వాల్చిన మంచంగానీ, అతని బట్టలు గాని లేవు.

"బావేడే భారతి?" అంటూ వెనుదిరిగి చూసింది భారతి కళ్ళనిండా నీళ్ళు క్రమ్ముకున్నాయి. ఏమీ మాట్లాడకుండా గిరుక్కున తిరిగిపోయింది.

మాధవి కిదేం అంతుపట్టలేదు

అమ్మ వంటపని చేస్తోందేమో లోనే ఉండిపోయి వంటింట్లో నుండే పరామర్శిస్తున్నది కూతుర్ని.

పక్కలో దూరి వెక్కివెక్కి ఏడుస్తున్న భారతిని మళ్లీ అదే ప్రశ్న అడిగింది మాధవి

"అక్కా!" బావురుమంది భారతి. "బావ పోయాడక్కా!" అంది అక్కను బిగ్గరగా కౌగలించుకొని.

మాధవికి లోకమంతా గిర్రున తిరిగి పట్టయింది. క్షణంపాటు మూర్ఛపోయినట్లయింది.

"ఏమిటి? బావ పోయాడా?" తనను తనే మళ్లీ మళ్లీ పరామర్శించుకుంది భారతి

ఇంకా అక్కను వదల్కా మాధవి భుజంమీద తల వాల్చి వెక్కిళ్ళు కారుస్తూ ఉండిపోయింది.

మాధవికి తన హృదయం స్పర్శతో ఎవ్వరో అతో చిత్రవధ చేస్తున్నట్లనిపించింది. ఏమీ నమ్మలేని నిజాన్ని, పేద అనుభూతిని అర్థం చేసుకోవాల్సి వచ్చింది ఆమెకు.

"భారతీ! నిజంగానా? బావ చని పోయాడా?" అంది ఎక్కిళ్ళ మధ్య అస్పష్టంగా, ఎలుకుతూ. అవిడకూ, వళ్ల నీళ్ళు ఆగలా. చెలియలికట్టని దాటబోయి నిలిచి పోయిన తరంగ మధ్య సముద్రం పెరుగుతున్నాగా, కన్నీళ్ళు కొలనులో అలాగే నిల్చిపోయాయి

"పోనక్కా! మరు ప్రొద్దున నీకు పరీక్షలు మొదలవుతాయిని, అమ్మ నీకు వ్రాయలేదు. అదేంటో అమ్మ ఆరోగ్యం చాలా మారిపోయింది"

"భారతీ! ఎక్కడ అయిపోయాడో" అని పిలుస్తున్నట్లుంది అక్కగారి, మాటల మధ్య లోనే వినిపించింది.

గిరుక్కుని కళ్ళు తుడుచుకుని "ఏమిటో, బావ పేరు పలికితే అమ్మ ఏడ్చిపోతుంది. ఏ ఒక్క! ఇక కన్నీళ్ళు

# పెద్దకథ ప్రారంభం!

చూస్తే, మరీ శివమెక్కి పోతుంది." అంటూ వెళ్ళిపోయింది.

మాధవి నిర్విణ్ణ అయిపోయింది. గత జీవితం అంతా జ్ఞప్తికి వస్తూంటే కదల కుండా కూర్చుండిపోయింది.

తనకు ఏడేళ్ళ వయస్సు రోజులు. అకస్మాత్తుగా నాన్న ఎక్కడికో వెళ్ళాడు. వెళ్ళినాలుగైదు రోజుల వరకూ రాలేదు. వారం రోజుల తర్వాత అత్తయ్యా, వెంట బోడి గుండు చేసిన చంద్రం బావతో తిరిగి వచ్చాడు.

పదేళ్ళ చంద్రాన్ని చూడగానే మాధవికి ప్రాణం లేచివచ్చినట్లయింది. భారతి చెల్లెలన్నమాటే గాని తన జట్టసలు బొత్తిగా ఉండదు. ఎప్పుడూ పోట్లాడ్డమో ..... బొమ్మల పెళ్ళిళ్ళు చెరిపేయడమో .... బొమ్మరిళ్ళు కూలదోయటమో.....చేస్తుండేది. కనుక భారతిని తన ఛాయల కేస్సైనా రానిచ్చేదికాదు.

తన కసలు బావను చూడటం అదే మొదలు. అంతకుముం దెప్పుడో వచ్చారుట. కాని తనకు జ్ఞప్తికిలేదు.

"నీపే రేమిటి ? చంద్రం కదూ ?" అని అడిగింది. క్రొత్తగా అవుపిస్తున్న ఆ ఇంట్లో తనను గురించి అడిగేసరికి చంద్రం బెరుకు కాస్త తగ్గింది. "అవు"నన్నాడు.

"నా జట్టుంటావా ? ఆడుకుందాం."

'సరే' నన్నట్లు తలూపాడు చంద్రం.

"మరే. ఈ బోడిగుండేమిటి ? ఎంచక్కా క్రాఫు చేసుకుని వంకులజుట్టుతో ఉండాలి కాని."

"మా నాన్న....చనిపోయాడు" అన్నాడు పౌక్కాకొసతో కళుతుడుచు కుంటూ.

తనకూ బాధ కలిగింది. "పిద్యకు చంద్రం చంద్రం, మా నాన్నన్నాడుగా. అది పోనీలే, మన మాడుకుందాం రా" అంటూ పిలిచింది.

ఇద్దరూ కలిసి రోజూ బాగా ఆడుకునే వారు. భారతిని తమ జట్టు రానిచ్చేవారు కాదు. బాగా ఏడిపించేవారు దాన్ని.

"పొలాలేపు వెళ్దామా చంద్రం ?" అని నోరోజు తనంటే, "అదేమిటే .... చంద్రం నీకు బావ అవుతాడు. బావ అనాలి తెలిసిందా ?" అంది అమ్మ.

"బావా ?" సర్లే అలాగే అంటాను లెమ్మనుకుంది.

అంతా నిన్న మొన్నటి సంఘటనలాగా. దొర్లుకుపోయాయి, మాధవి వూహాపథంలో,

చేలు, పొలాలు, మైదానాల వెంబడి తిరిగే వారు. ఏ క్రొత్త వింత ఎవరికి తోచినా, ఇంకొకరు అందులోని ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని పాలు పంచుకునేవారు.

బళ్ళో కూడా వకే క్లాసు. ఆనాటి స్నేహితు లెందరో మాధవికి జ్ఞప్తికి వచ్చారు.

బావ.... అన్న పదమే హృదయంలో సుడులు తిరుగుతున్నది.

'బావ కీగతి పట్టడంలో తనెంతవరకు బాధ్యురాలు ' అన్న వూహ రాగానే, మాధవి మనస్సు పిండుకుపోయి, బాధతో గుండె మెలికలు తిరిగింది.

చివరకి చావుకు కూడా తనే కారకురాలేమో .... తనవల్ల గ్రుడ్డివాడైన బావ, తననే తన కళ్ళుగా భావిస్తే .... ఆ కళ్ళే బావను మోసగించితే .... కాళ్ళు గోతిలో దూకక మానుతాయా ?

"బావా !" అని ఆక్రోశించింది హృదయము.

బావ కళ్ళు పోయిన ఉదంతం. విచిత్రం.

ఆమధ్యే వూరికి క్రొత్త వైద్యశాల తెరిచారు. బడికి వెళ్తూ వస్తున్నప్పుడల్లా, తనకూ బావకు, అలా లోనికి చూడ బుద్ధయ్యేది. మెడలో ఏదో తీగలాంటిది వేసుకుని అందరినీ తట్టిచూసే డాక్టరు, రంగు రంగుల మందులు కలిపి యిచ్చే నర్సు, తమకో వింతగా కనిపించేవారు. ఇంజక్షన్ సంగతి సరేసరి. అసలు డాక్టరు దేముడేమో .... కాకపోతే, చస్తారన్న వాళ్ళను బ్రతికించట మేమిటి ? ఆ కాసిన్ని రంగు నీళ్ళతో జబ్బు నయం చేయటమేమిటి ?

వోరోజు ఆదివారంపూట బడికి సెలవు. తనూ, బావ,నాన్నారితో పొలంవేపు వెళ్ళారు. తనకు బావంటే ఎంతో ఇష్టం. ఎప్పుడూ తమ ఇద్దరికీ ఆడుకోవాలనే అనిపించేది. ఆదివారంమాట చెప్పాలా ?

పాత ఆటలతో విసుగెత్తిపోయింది తమిద్దరికీ .... డాక్టరాట ఆడుకుందామనుకున్నారు.

"బావా ! నేను నర్సును."

"నేను డాక్టరును."

"మరయితే, మందులు తీసుకునేవాళ్ళో ?"

భారతిని తమ వెంట తీసుకురానందుకు విచారించారు.

"పోనీ మధూ ! నువ్వు మందు తీసుకు రావటానికి రా. నేను మందిస్తాను. డాక్టరు వూరెళ్ళారనుకో...."

"లేదు బావా నేనే నర్సును."

"కాదు నేను."

"బావా ! నర్సులు ఆడవాళ్ళుంటారుకాని మగవాళ్ళుంటారా ? కనుక నువ్వు మందుకు రా."

చివరకు తన బలవంతంమీద బావకు ఒప్పుకోక తప్పిందికాదు.

"నర్సమ్మా, కాల్లో నొప్పి .... కాదు. కంట్లో నలకబడి ఎర్రబారిందమ్మా" అంటూ వచ్చాడు చంద్రం. ఒకచేతో కన్ను బాగా తెరిపించుతూ.

"ఏదీ చూడనీ ...." అబ్బా ! చాలా రోజులైందే ... మందు తీసుకోవాలి. అలా పడుకో మందు వేస్తాను" అంటూ దగ్గరలో ఉన్న ఏదో ఆకు తుంచి పాలను బావ కళ్ళల్లోకి జారవిడిచింది.

"అబ్బా ! మధూ ! ఏంచేసావే ! మండుతోంది" అన్నాడు కళ్ళు నులుముకుంటూ.

"ఉత్తుత్తి మందే బావా !"

"మాధవీ !" అని అరిచాడు బావ. ఆనాటి ఆ కేక తలుచుకుంటే, వళ్ళు కంపరమెక్కింది మాధవికి. "అబ్బా ! అమ్మా ! నా కళ్ళు మండుతున్నాయే. కాసిని నీళ్ళు తీసుకురా."

తను గాభరాగా బావిలోకి దిగి నీళ్ళు పట్టుకువచ్చింది. కళ్ళను బాగా, కడిగింది. ఐనా కళ్ళు తెరపిడి వళ్ళేదు.

తనకు భయం వేసింది. బావ ఇంకా మంటలంటూ విలవిల్లాడి పోతున్నాడు.

పాలేరు రంగడ్ని పిలిచింది. వాడు ఏడుస్తున్న బావను ఇంట్లోకి తీసుకువచ్చాడు.

తను భయపడుతూనే జరిగిన సంగతంతా, అత్తయ్యకి చెప్పింది.

"ఏంటమ్మా ! ఆ బాయి ప్రక్కన ఆకులు త్రెంపి కళ్ళల్లో పోసారా !" అన్నాడు పాలేరు గాభరాగా.

"ఔను అదే .... తెల్లగా వూస్తున్నది లేదూ ? అదే. దాని పాలు." అంది తన కేమీ తెలియక అయోమయంగా.

"అమ్మగారూ !" అని అరచాడు

తలంగడు. "లవి శోర్లేడు పీడలం" త్వరగా పదండి డాక్టరు దగ్గరికి" అంటూ ఎవ్వరి సమాధానం ఆశించకుండానే బావను ఆస్పత్రికి తీసుకెళ్లాడు.

పాత సంఘటనలన్నీ గూడు కట్టుకుని ఉన్న మాధవి మెదడు మొద్దుబారి పోయింది.

ఆరోజు అత్తయ్య గుండె చెరువయ్యేలా ఏడ్చింది కారణం ? డాక్టరు అప్పటికే లాభంలేదన్నాడు. కలర్ పిగ్మెంట్సు తిన్న సింపేమో .. కనుపాపలు తెల్లగా మారి పోయాయి.

అంతటికీ కారణం తను ....

ఒకరి జీవితంలో ప్రధాన పాత్ర వహించే అంగాల్ని పోగొట్టింది తను. తనకి క్షమ అన్నది దొరుకుతుందా ?

అమ్మ నుండి చీవాట్లు తింది. కాని అత్తయ్య ఏమీ అనలేదు.

అవును. ఏముంటుంది ? ప్రపంచంలో విలువైన అయిదవతన మేనాడో పోయింది. ఆనాడే తన వెలుగింతా నశించిం దను కుంది. కాని మిణుగురులా ఆమె జీవితంలో బావఉన్నాడు. దాన్నే పెద్ద దీపం చేసు కుని, ఆ వెలుగులో బ్రతుకును చక్క దిద్దుకోని, తనకున్న లోటు మరుద్దా మనుకుంది. కాని తనవల్ల విధి ఇలా ప్రేరే

# మహాసిన కిటికీ


పించి ఆ ఒక్క మిణుగురును కూడా ఆర్పే సిన, ఆ విధిని ఏమనాలి ?

అమ్మ కొన్నిన్ని రోజులు తనని తిడు తూండేది.

కాని ... అత్త, బావ లిద్దరూ దీనివల్ల చాలా మారిపోయారు.

అత్తయ్యలోపూర్వం వుండేఉత్సాహం, వెలుగూరేకుండా హరించుకుపోయాయి. ఇక తనకు మిగిలిందల్లా అర్థంలేని మనుగడే అనుకుందేమో .. ఉద్వేగరహితంగా, తన ఆరి పోయిన ఆశల తాలూకు ఛాయల్ని కొడు కులో వెతుక్కుంటూ కనిపెట్టుకొను ండేది.

బావ చాలా మారిపోయాడు నవ్వుతూ, నవ్వించే బావ గంభీరంగా మారిపోయి ఎప్పుడూ ఏదో ఆలోచించేవాడు. కొడిగట్టిన దీపంలా వెలిగే బావ ముఖంలో, తన కెప్పుడూ చూసినా దైన్యం, నిరాశల తాలూకు నీడలు పర్చుకుని దిగులుగా ఉండేది. నల్లటి కనుపాపల బదులు లోతుకు పోయిన రెప్పల్లో కనుపించీ కను పించకుండా దాక్కుపోయిన ఆ తెల్లని స్ఫటలాన్ని చూసేసరికి తనకు కళ్ళ నీళ్ళు తిరిగేవి.




తని అర్థవంతంగా ఆలోచించలేని పసి తనమైనా, బావ గురించి తన మనసెప్పుడు ఆలోచించేది

తన వల్లనే బావ కళ్ళు పోగొట్టు కున్నాడు తనే బావ కళ్ళయితే అవును. తనకు చంద్రం చూపే . తను అతని అంధ కారమయమైన జీవితంలో అతను చూడ గలిగే జ్యోతిని వెలిగించిది చేసిన పాపా నికి పరిహారం ఈ పనికి భగవంతుడు అన్నివిధాలా సాయపడా లనుకునేది.

ఆ ఆలోచన వచ్చినప్పటినుండి బావను అనేకవిధాల కనిపెట్టుకుని ఉండేది

"మధూ ! నీ కెందుకులేవే ... శ్రమ" అని బావ అంటూంటే,

"బాగుంది బావా! నాకు శ్రమేమిటి? నీ శ్రమా, నా శ్రమా ఒకటి కాదా ?" అనేది

"మధూ నేనిలా నీకు చాలా కష్టం కలిగిస్తున్నాను కదూ!" అనేవాడు భారంగా.

"బావా ! నా కొకరు భారం కలిగించట మేమిటి ? నేనే నీ కన్నను కో . . నా టి లోటును, నేను భరిస్తాను బావా ?"

ఈ మాటలు అంటున్నప్పుడు బావ కిరణాంతాలు లేని కళ్ళల్లో మెరిసిన సంతృప్తిరేఖ బావ్యాంతరంగా కండిపా అని ఆశించేది.

కాని, విధి విచిత్ర, తన . . . ఒకే గమ్యంలో ఎదునింపలేని బావకి తను రెండో ప్రాణ మయింది

బళ్ళు తెరిచాగా బడికిపోనిస్తోంది తను.

"ఇదేమిటి మధూ! నువ్వు ... నా కెంత నష్టమో తెలుసా ! నా కళ్ళు ఎదుపుకోలేం టే, రేపు నాకు తగినంత విజ్ఞా నాన్ని సమకూర్చుకునే దెట్లా?" అని అంటూ బావే తను బళ్ళో చదవటానికి కారణ మయ్యాడు

బళ్ళో జరిగిన విషయాలు, జరిగిన వింతలు, విశేషాలు . . . బావకు తను చెప్పేది ఎంతో ఆసక్తితో వినేవాడు.

"ఇంకేమిటే మధూ! నిన్ను మాస్టర్లు మెచ్చుకునేవారా. ఏమన్నారు . . ." అనేవాడు చిరునవ్వుతో.

అబ్బ! ఎంత నిర్మలమైన చిరునవ్వ అది ! ఎయిలో, 'అయ్యో ! నాకొ బాగా మధూ ఎక్కే పోయింది ' అన్న కల్మషం ఏ . . . కనిపించేది కాదు

ఇలాంటి పవిత్రపురుషుని కి తనెంత

ద్రోహం చేసానే' అన్న విచారం కలిగేది తనకు.

బావ విజ్ఞానం అపారం. తనతోటే చదివించుకు విని, తనకే బోధించేవాడు. 'ఫలానా పానిపట్టు యుద్ధం, ఎప్పుడు, ఎవరికి జరిగిందబ్బా' అని తను ఆలోచిస్తుండగానే బావ నుండి ఠక్కున వచ్చేది సమాధానం. పరీక్షలప్పుడు కూడా ఎంతో సహాయం చేసేవాడు. తను స్కూలుఫైనల్లో ఫస్టులో ప్యాసయినందుకు కారకుడు ముమ్మాటికీ బావే ....

"బావా, నావల్లనే కదూ నీకీ నిర్భాగ్య జీవితం. నామీద కోపం ఎందుకు లేదు." అనేది.

"పిచ్చి మధూ ! నా కళ్ళు పోయినా, అంతకంటే అందమైన కళ్ళున్న మొత్తం మనిషినే సంపాదించుకున్నానా ? ఇప్పుడు చెప్పు. నా జీవితం నష్టపోయిందా ? లాభపడిందా ?"

విజ్ఞుడైన బావకు, తనేం చెప్పగలదు ?

"మరోమాట మధూ ! నీమీద నాకెందుకు కోపం? కొన్ని జరగవల్సిన సంఘటనలు విధి మానవుల్ని నిమిత్తమాత్రులుగా పెట్టి జరిపిస్తుంది. దానికి నువ్వు బాధపడకూడదు మధూ !" అని అంటూంటే .. తన కళ్ళు కృతజ్ఞతతో మెరిసేవి.

అసలు బావ నిజంగా దేవుడిలాంటివాడు. స్కూలు ఫైనల తరువాత నాన్న చదివించనన్నాడు. కారణం ! ఆర్థిక పరిస్థితి, తను ఆడపిల్ల నవటమూను

'ఈ చదు వింతటితో ఆగిపోయింది' అని తను అనుకుంది.

కాని అమృతమూర్తి బావవల్ల అలా జరగలేదు. "మామయ్యా ! నాదో మాట వింటారా ? ఏటా ఏటా మా పొలంనుండి వచ్చిన డబ్బు బ్యాంకిలో వేయటం తప్ప, అది ఉందని అనుకోవటం తప్ప, మనం దానివల్ల పొందుతున్న ప్రయోజన మేమీ లేదు కనుక నా అభిప్రాయం ప్రకారం అది మధు చదువుకు వెచ్చిస్తే బాగుంటుందని నా అభిప్రాయం" అన్నాడు.

కాని అత్తయ్య ఒప్పుకోలేదు.

"అమ్మా ! మన జీవితాల్లో వెలుగేనాడో నశించిపోయిందమ్మా. అది ఆశించడం కూడా మన తెలివితక్కువతనమే. బిందుపిల్లకు మనకు సాధ్యమైనంతవరకు ఇతరుల బ్రతుకుల కాంతివంతం చేద్దాం" అంటూంటే, అత్తయ్యా కళ్ళల్లో, బావ కళ్ళల్లో కన్నీళ్ళు ఆగలేదు.

తను పి. యు. సి. మొదలెట్టింది. బావ కాలేజీ సంగతులు ఎంతో శ్రద్ధతో వినేవాడు.

"కాలేజీ మనిషి జీవితంలో యౌవనదశలాంటిది. అది అందరికీ అందదు. అందినవాళ్ళు సద్వినియోగ పర్చుకోవాలి. అక్కడి నుండే, మన జీవన మార్గానికో గమ్యం నిర్ణయమయ్యేది. మధూ ! బాగా చదువుకో" అని తల త్రిప్పుకొనేవాడు. తనకు కన్నీళ్ళగపడకూడదని.

తనది పి. యు. సి., బై. పి. సి గ్రూపు. ఒకరోజు తనలో ఆశాకిరణం తళుక్కున మెరిసింది.

కప్పు జ్ఞానేంద్రియాల క్లాసులో లెక్చరరు 'వైజ్ఞానిక ప్రమాణాలవల్ల కన్నుల్ని మార్చవచ్చు' నన్నారు.

తనలో ఆశ మొలకెత్తింది. లేచి నిలబడి అడిగింది. "అలా ఏ పరిస్థితులలో మార్చవచ్చు మాష్టారు" అని అడిగింది. 'కంటియొక్క నర్వస్ సిస్టంపాడయి పోకుండా ఉంటే మార్చవచ్చు' నన్నారు.

"బావ మళ్ళీ లోకంలోని వెలుగుని చూసేవా డెందుకు కాగూడదు? అదృష్టం బావుండి బావ నర్వస్ సిస్టం బావుంటే కళ్ళు మళ్ళీ వస్తాయి"

ఆ అదృష్టాన్ని పరీక్షించా లనుకుంది తను. ఎల్లాగూ, తనది బై పి సి గ్రూపే. తనవల్ల పోయిన కళ్ళు మళ్ళీ తనే రప్పిస్తే . బావకు ఋణం తీర్చుకునే మార్గం ఇదే ననిపించింది.

ఆ తర్వాత బావ ఎప్పుడూ తన్ను "డాక్టరమ్మగారూ !" అంటూంటే, తన ముఖం గర్వంతో వెలిగిపోయేది

"అయితే .... మరెవ్వరికీ వైద్యం చేసినా 'నీ చేతి మాత్ర, వైకుంఠ యాత్ర', అన్నట్లు చేయకు మధూ !" అన్నాడు నవ్వుగా నవ్వుతూ.

మానిపోతున్న పుండును పొడిచినట్లయింది. "బావా !" అంది తను వికలమవుతున్న హృదయాన్ని కూడగట్టుకుని.

అంత దృష్టిలేని బావైనా, తన మాట వచ్చిన ధ్వనిని గుర్తించాడు. "ఏదో పరిహాసాని కన్నాను మధూ!" అన్నాడు, చేతులతో తడుముతూ. దగ్గరిగా వెళ్ళి కూచుంది తను. తడియైన తన కళ్ళు తుడుస్తూంటే ఏదో అనిర్వచనీయమైన ఆనందం కలిగింది

ఆస్పర్శ .... ఆ సాన్నిధ్యంలోనే ఉంటుందేమో .... ఆ చల్లదనం. ఎప్పుడూ బావ


# పాఠకులకు మనవి

1—1—1966 నుంచి ఆంధ్ర పత్రిక దినపత్రిక, ఆదివారం పత్రికల ధరలు 10, 15 పైసలుగాను, ఆంధ్ర సచిత్ర వారపత్రిక 35 పైసలుగాను మార్చటం జరిగింది. కొత్త చందారేట్లు కూడా తదనుగుణంగా మారుతాయి. ఈ క్రింద, ఇంతకు ముందే ప్రచురించిన పోస్టల్ చందా రేట్లే కాక, ఏజంట్లవద్ద పత్రికలు తీసుకునే చందాదారులకు వర్తించే చందా మొత్తములను కూడా సూచిస్తున్నాము.

## ఆంధ్రపత్రిక దినపత్రిక

| | ఏజంటు ద్వారా రూ. పై | పోస్టుద్వారా రూ. పై |
|---|---|---|
| ఒక సంవత్సరం | 38—00 | 46—00 |
| ఆరు మాసాలు | 19—00 | 23—00 |
| మూడు మాసాలు | 9—50 | 11—50 |
| ఒక మాసం | 3—25 | 3—85 |

## ఆంధ్ర సచిత్ర వారపత్రిక

**14—1—66** నుండి

| | | |
|---|---|---|
| ఒక సంవత్సరం | 18—20 | 19—25 |
| ఆరు మాసాలు | 9—10 | 9—62 |
| మూడు మాసాలు | 4—55 | 4—80 |

ఆంధ్రపత్రిక, ఆంధ్రసచిత్ర వారపత్రిక అభిమానులు ఎప్పటివలె మాతో సహకరించగలరని ఆశిస్తున్నాము.

మేనేజర్,
ఆంధ్రపత్రిక.




రాత్రులందు చదవండి

2 పుస్తకముల సెట్టు రు 2-50
కొక్కోకశాస్త్రము 84 ఆసనములు
(చిత్ర పటములతో) సుహాగ్ రాత్
ఒక్కొక్క పుస్తకం రు. 1—50
పోస్టేజి ప్యాకింగు అదనం.

ARAHANT BOOK DEPOT.,
26, ALIGARH (U .P.)




మద్రాసుకు స్పెషల్ డిస్ట్రిబ్యూటర్లు:
మె॥ మోతీ & కంపెనీ, 214, గోవిందప్పనాయక్
వీధి, పి. బి. నెం. 1902, మద్రాస్—1.


# మూసిన కిటికీ

కేసే చూస్తూ బావ దగ్గరే ఉండాలని పించేది.

కాని బావే తన్ను మందలించేవాడు "మధూ ! నీ చదు వెవరు చదవాలి ? నీ ఆశయం నెరవేరటానికి బాగా కృషిచెయ్యి." అని ప్రోత్సహించి రోజరోజుకూ, నవోత్సాహాన్ని కలిగించేవాడు.

అదృష్టం బావుండి తను క్లాసుతో ప్యాసయ్యింది మార్కులు కూడా బాగానే వచ్చాయి.

డాక్టరు చదువుకు సీటు దొరికిన్నాడు బావ ఆనందం చెప్పలేదు తను.

"నిజమా మధూ !" అంటూ తన చేతిని గుండె కానించుకుని, త్వరలోనే . ఏదో జ్ఞప్తికి వచ్చినట్లుయి, వదిలేసాడు.

బహుశా ఈనాటి వియోగం, పరిస్థితులు వూహించుకున్నాడేమో. .

ఎప్పుడూ ఇంట్లో లభించేది తనకు బావ అండే మెడిసిన్‌కు కూడా నాన్న అభ్యంతరం చెప్పాడు.

"పరాయి వూళ్లో ఈడొచ్చిన ఆడ పిల్లను చదువుకు వదిలేయటం నాకేం భావ్యంగా లేదమ్మా !" అన్నాడు అందులో తను ఆర్థికంగా అశక్తుడననే భావం కూడా లేకపోలేదు.

"పోనీలే మామయ్యా ! మనింటికి ఆడదైనా, మగవాడైనా మధూయే కదూ ! అదృష్టంలేక, చదవాలన్న వాళ్లకే మెడిసిన్ దొరుకుతుందా ? ఇప్పుడు దాని కింత మించిపోయిం దేముంది, చదవనీయండి" అన్నాడు.

చంద్రంబావ పొలాల నుండి ఎలా కొంచెం చెప్పుకోదగ్గ మొత్తం వస్తుండటంవల్ల నాన్న బావ మాట కెదురు చెప్పలేక పోయాడు.

ఎట్లాయితేనేం . పొరుగూరి ప్రయాణము, చదువు అదే మొదలైంది.

హాస్టల్లో ఉండే ఏర్పాటుచేసి వచ్చాడు నాన్న

"బావా! నా ఆశయాల్లో ముఖ్యమైన దిది. ఫలించాలని కోరుబావా!"

కాళ్లపై బడబోతున్న తనను లేపనెత్తాడు. "మధూ! ఏస్తువులను నీడ వీడనట్లే నీ ఆశయాల సఫలీకృతానికి నాఅభిలాష ఉండే తీరుతుందిలే.....మధూ! ఎందుకోనాకు సొసన్నిహితవస్తువును పోగొట్టుకున్నంత బాధ కలుగుతున్నది ఐనా దానికి ఆశయాల మెరుగులతో, కాంతిపుంజములు చిమ్ముకుంటూ, మళ్లీ నాదగ్గరికి వస్తుందనే, నిన్ను మనసారా దీవిస్తున్నాను." అన్నాడు.

ఇంటివాళ్లను, ఎంతో జాగ్రత్తగా కని పెట్టు కోవాలను కున్న బావను విడిచి వెళ్తుంటే ఎంతో దుఃఖం కలిగింది. కాని అవన్నీ ఆశల అట్టడుగున పడిపోయి అంతగా బాధించలేదు.

* * *

"అక్కయ్యా ! లమ్మ ఎంతోసేపటి నుండి పిలుస్తోందే" అంటూ భారతికుదుపుతూంటే మళ్లీ ఈలోకంలోకి వచ్చింది.

అప్పుడే వచ్చిన రాఘవయ్యగారూ, కూతుర్ని పరామర్శించారు. ఆయనకు జరిగిన విషయం గూర్చి తలవంపుగానే ఉంది. ఎందుకంటే . . కూతురు ఆశలు సొంతం కాకున్నా, కొంత వరకేనా తెలుసు. వాటికి జరిగిన అన్యాయానికి, ముఖ్యంగా ఒక అమాయకుడికీ, తన ఆత్మీయుడికి జరిగిన అన్యాయానికి కుమిలిపోతూంటే ఎలా సంతోషంగా మాట్లాడగలడు ?

అన్యమనస్కంగానే అన్నం కెలికి, వంటింటింటినుండి బయట పడింది

కూతురి ప్రశ్నకు తల్లి విస్తుపోయింది ఆమె ఆశయాలుపేరు తనిప్పుడో డాక్టర్ తల్లి అందుకు దగ్గ గర్వమూ, అతిశయమూ వున్నయి క్రొత్త నగేదైనా చేయించుకుంటే నలుగురికి చూపించినట్లు, ఆవిడ మాట్లాడే ప్రతి నాలుగోమాట తనకూతురి డాక్టరీగురించే.

విధివంచితుడైన చంద్రంపైన ఆవిడకు ఏనాడూ అభిమానం లేదు. అట్లాగని జాలి లేదనికాదు. "ఆ ఏముందిలే. .అంతా ప్రారబ్ధం అది అట్లా జరగాల్సి జరిగింది కాని " అంటూనే, సిఖ్ఖు నమిలేవి మాటలు దొరక్క.

పింతంటి కుర్రాడు ప్రొద్దస్తమానూ ఇంట్లో, దేవులాడుకుంటూంటే ఆపిడకూ బాధకలిగేది. కాని ఇంట్లో ఆత్మీయులకు తగిలిన దెబ్బకు కలిగిన హృదయ స్పందన, అపతల ఏ బిక్షగానికో తగిలిన దెబ్బకు కలిగిన హృదయస్పందన వేరు.

ఆవిడకు కలిగిన జాలి రెండవ రకమైనది.

గిధిచేరి బావ స్మృతులను పునరావలోకనం చేసుకో యత్నించింది మాధవి.

తనుమెడిసిన్ మొదటి సంవత్సరంలో

అంతగా చెప్పుకునే విశేషాలు ఏంజరగలేదు. పైగా రాజకీయాలమధ్య నలుగుతున్న విద్యార్థులు, వాళ్ల ఆవేశం, ఆచరణలు అన్నీ తనకు విచిత్రంగా కనిపించి వక విసుగులాంటిది మనస్సులో బయల్దేరటం వల్ల తనెవ్వరితోను ఎక్కువగా మాట్లాడేది కాదు.

సెకండ్‌టర్మ్ చివరలో వకనాడు టెలిగ్రాం వచ్చింది. 'టెలిగ్రాం' అంటే ఏదో ఆకస్మికవార్త. జీవితంలో టెలిగ్రాం అందుకోవటం అదే మొదటిసారి.

'అత్తయ్యకు సీరియస్‌గాఉంది వెంటవేరా!'' అని ఉంది. అత్తయ్య అంటేనే, తనమనసులో మెదిలేది, ఒక అమాయకమైన నోరు లేని మరబొమ్మ. అసలావిడ ఇంట్లో ఉన్నదీ లేనిదీ బయటివాళ్లకు తెలియనివ్వకుండా గుట్టుగా బ్రతికే మనిషి.

ఇల్లు చేరుకునేసరికి అత్తయ్య మృత్యుశయ్యపైనుంది. ఎన్ని ఉపవాసాలుచేసిందో చిక్కి శల్యమై పోయింది. అన్నిటికిపైగా ఆవిడ మానసికంగా, కృంగి పోయింది.

ఔను మరి ''ఆవిడ జీవితంలో మిగిలిన వెలుగేమిటి?'' అని ప్రశ్నించుకుంటే 'శూన్యం' అనే జవాబు వస్తుంది.

ఆరిపోయిన దీపపు ప్రమిదలాంటి బావను కనిపెట్టుకుని మోడువారిన జీవితాన్ని, అలా గడపటం తప్ప ఆవిడ చేసిందీ, చేయగల్గిందేమీ లేదు.

చివరకు బావకు, 'తనకూ, వో అమ్మ ఉంది' అనే ధీమా నమ్మకంచేసి పోయింది.

చనిపోతూ, ''మధూ ! బావను కాస్త కనిపెట్టూలమ్మా'' అంది. నాన్నకు అక్కయ్యగా పుట్టిన అత్తయ్యకు తన మీద ఎంతో హక్కు ఉంది. కాని, ఎన్నడూ నోరెత్తి, పల్లెత్తు పని చెప్పలేదు. అడగలేదు.

మొదటిసారిగా తన్ను అభ్యర్థించింది.

'తన కొడుకు అనాథ అయిపోతున్నాడే' అన్న దిగులు ఆమెను ఎంతగా వేధించిందో, అందుకనే ఆవిడ అలా నోరు విడిచి చెప్పగలిగింది. అంతటిపూజ్యమూర్తి కడసారి అభ్యర్థనకు తనిచ్చిన విలువేమిటి ? ప్రస్తుతానికి ఏమీ లేదన్నట్లే....

అత్తయ్య పోవటంతో బావ చాలా బాధపడ్డాడు. పసిపిల్లాడిలా ఏడ్చాడు.

ఆనాటి రాత్రి .....

అబ్బ ! తలుచుకుంటేనే భయం వేస్తున్నది అలా జరిగింది తమిద్దరి మధ్య సంభాషణ

''ఎందుకు బావా ! అలా ఏడుస్తావు? అమ్మలా చూసుకోదగ్గ అత్తయ్య ఉంది. నీ జీవితంలో అడుగిడే నే నున్నాను. మామయ్యున్నాడు.''


తర్వాత తనకే మాటలు దొరకలా.

వెచ్చని కన్నీరు బావ చెక్కిళ్లను తడిపింది. ''మధూ ! కన్నతల్లి ప్రేమ అపారమమ్మా. అందులో నాలాంటి పసిపిల్లవానిలాంటి వాడికి అది అత్యవసరం కూడా. మీరు లేరనీ, నాకేమీ కారనీ అనటంలేదు. కాని మమతా బాధ్యత రెండూ ఎన్నటికీ వక్కటి కాలేవు'' అంటూ తన చేతులను తీసుకుని, ''మధూ ! నా కేదో భయం వేస్తున్నది. నేను జీవితంలో ఏ వెలుగుని చూసి బ్రతకాలి ? అండదండలుగా ఉండే అమ్మానాన్నల కప్పుడే నూరేళ్లు నిండాయి. ఇక నాకు మిగిలిన వెలుగు నువ్వొక్కర్తెవే. ఈ సుందరమైన చేతులు నన్నెప్పుడూ ముందుకు నడిపించులాయనీ, ఈ కన్నులు నావి కావాలనీ.... ఈ హృదయంలో నేను ప్రతిష్ఠించబడాలని కోరుకుంటున్నాను. నాకు తెలుసు, ఇది దురాశే. కాని నువ్వు మన్నించగలవనే ధీమాతో నేను అడుగుతున్నాను. కాని మధూ ! నా కేదో భయం వేస్తున్నది. నన్ను ప్రేమించినవాళ్లందరికీ నేను దూరమవుతున్నాను దూరమౌతానేమోనన్న భయం కూడా నాలో ఏమూలో ఉండి, మాటిమాటికీ నాలో ప్రతిధ్వనించేలా అరుస్తున్నది. నాకు అన్యాయం చెయ్యకు మధూ ! జీవనమార్గంలో పయనించే నాలాంటి అంధ బాటసారికి, నీ సహాయము అనివార్యము దాన్ని కోరే హక్కు నాలో లేదు. కాని, ఏదో దురాశే నన్ను ప్రేరేపించుతున్నది. మధూ ! నాకు దూరం కానని మాటిస్తావా ?''

''మరోమాట. నువ్వా మాటలు నీ హృదయసాక్షిగా, మనస్ఫూర్తిగా కాక ఎరిస్థితుల బలవంతంవల్ల గానీ, నీ గ్రుడ్డి బావ మీది జాలివల్ల కాని ఇవ్వనద్దు. నాయీ కోరిక యోగ్యమైతేనే మాటివ్వు''

తననుండి ఏం సమాధానం రాలేదు.

''ఆలోచిస్తున్నావా మధూ ? బాగా ఆలోచించుకునే, ఈ నిర్ణయానికి రావాలి. ఒకరి గురించి నీ జీవితంలో నిప్పులు పోసుకో,



ల్పిన సమయం."

మెల్లిగా నా చేత్తో బావ నోరు మూసాను.

'బావా ! ఇంకా నామీద నీకు నమ్మకం లుగలేదా ? నేను ప్రేమిస్తున్నది నీ రూపాన్ని కాదు. నీ హృదయాన్ని. కోయ డనిదీ, తాకబడనిదీ, చావు లేనిదీ అయిన ఆత్మను. అంతేకాని భౌతిక సుఖాలను దు బావా !"

"మధూ !" అక్కున చేర్చుకున్నాడు నని "పేదకు పెన్నిధి దొరికినంత సంతోషం లుగుతున్నది నాకు. ఇక నాకు యంలేదు. మధూ ! విధి వంచితుడనైన, పొద్దున్నే మాతృత్వపు మమతను పోగొట్టు న్న నాకు నీ మాటలు ఆ లోటును భర్తీ స్తాయనుకో..."

ఆ కౌగిటిలో, ఎనలేని సౌఖ్యం కనిపిం ంది. చల్లటి పిల్లగాలుల సౌరభ్యంలో, వేవో లోకాలకు తేలిపోయారు తామిద్ద గాను

తనకు ఇప్పుడూ అంతే ... బావను ఇది రకు ఎలా ప్రేమించిందో ఇప్పుడూ అంతే రి ఈ విధి వైపరీత్యం ఏమిటి? తను సిన త్యాగం, తనన్ని రోజులు పడ్డ శ్రమ, హోరాత్రా లనేకం చేసి కష్టించిన ఫలితం ర్తించబడకుండానే పోయింది

## మూసిన కిటికీ

ఇంతకూ మూలం బావ తనను అర్థం చేసుకోకపోవటమే .... శ్రీధర్ మనసులో మెదిలాడు. ఎంత వెన్నలాంటి మన సతనిది ! కోటీశ్వరుడి కొడుకైనా, రవంత గర్వం, అతి శయం, కాని లేవు.

బావ, శ్రీధర్ తనల మధ్య సంబంధాన్ని అపార్థం చేసుకున్నాడు. ఐనా బావదేం తప్పు కాదు. తమ నందరూ ... అలాగే అనుకున్నా రేమో ....

రెండేళ్ల క్రిందట మాట.

మెడిసిన్ ఫైనల్ సంగతులు జ్ఞప్తికి వచ్చాయి. శ్రీధర్‌ది నిండైన విగ్రహం ఆక ర్షింపబడే మనస్సూ, నడవడి అయినా తను మనసులో ఏ దురుద్దేశానికీ చోటివ్వలేదు

"గెట్ టుగెదెర్ వీక్" లో తమిద్దరి పరిచయం గాఢమైపోయింది

అన్నలూ, తమ్ముళ్లు లేని తన మన సులో శ్రీధర్ చోటు చేసుకున్నాడు .

అదేమిటో విచిత్రం. ఆడది కాస్త చను వుగా మాట్లాడితే చాలు మగవాడు పెడర్థా లనూహించుకుంటాడు పునాదులులేని మేడలు కడుతాడు.

అందరిలాగే .... శ్రీధర్ తనని ప్రేమిం చాననుకున్నాడు. కాని హృదయాలు విప్పి చెప్పుకోవటంవల్ల తమ మధ్య నున్న అపో హలూ, అపార్థాలు తొలగిపొయ్యాయి.

తన కధ బావ కథతోపాటు చెప్పింది. తన ధ్యేయం శ్రీధర్‌కు కూడా నచ్చిందేమో... ఎంతగానో మెచ్చుకున్నాడు.

ఆర్థికంగా, తను సహాయం చేస్తా నన్నాడు. దానికి తనను వేరేలా తలచవద్ద న్నాడు. అతనో కోటీశ్వరుడు. తలుచుకుంటే కొండమీది కోతైనా దిగి రాగలదు. అటువం టప్పుడు, ఇదో లెక్కా.

తనూ ఆలోచించింది. బావ డబ్బులతో పాటు నాన్నగారు కాస్త అప్పు చేయాల్సి వస్తున్నది. సహాయంగా కాకున్నా, మళ్లీ తీర్చే షరతుమీద ఒప్పుకుంది.

తన ఆశయాలు నెరవేరటానికి ఇదో త్రోవ అనుకుంది. కాని ఇదే తన బావను మరింత అగాధంలోకి త్రోసివైచి, జీవితా నికే కరువు చేస్తుందని కలనైనా తలచ లేదు

తనలో మెదిలే వకే వక ఆశాజ్యోతి 'బావ కళ్ళు రప్పించాలి' అన్నది బావ చెప్పినట్లు అది బాధ్యత కాదు ముమ్మాటికీ మమతే

ఇంట్లోకి కూడా తెలిసింది ఆ విషయం. నాన్నగారు తటపటాయించినా చివరకు గత్యం తరంలేక మౌనం వహించాడు.

ఆ సెలవుల్లో బావ పడిన బాధ వర్ణనా తీతం. అగ్నిపర్వతాన్ని అదుపులో పెట్టు కుంటున్న వాడిలా `విం౦చాడు. వెనకటి చలాకీతనం, ఉత్సాహం మొహంలో వెలిగే కాంతి మాయమయ్యాయి.

బావకు దగ్గరిగా వచ్చి కూర్చుందోనాడు తను

"ఎవరు ? భారతి ! అంటూ తడిమి చూసి మధూ! నువ్వా ! కులాసాయేనా?" అంటూ దూరం జరిగాడు.

ఏదో క్రొత్త ప్రవర్తన, ఆవేదనను మన సులో ఎంత దాచుకున్నా దాగటం లేనట్లు న్నది. ముఖంమీద బాధ స్పష్టంగా కనిపి స్తున్నది.

తనకూ బాధ కలిగింది.

"నేను బావా !" అంది తను. బావ చేతిని తన చేతుల్లోకి తీసుకుంటూ.·...

చేయి లాక్కున్నాడు. "పరీక్షలు బాగా రాసావా మాధవీ ?" సంబోధనలో కూడా క్రొత్తదనం కనిపిస్తున్నది. ఎన్నడూ తనను పేరెట్టి పిలవలేదు.



"విన్ని పొయ్యేముందక నానా అవస్థపడ్డా"

అంది తను.

"లేదు మాధవీ ! జీవం ఉన్న ప్రోడులో కాలం మార్పుల్ని తీసుకొస్తుంది. కాని, పండి వేగిపోయిన శల్యాల్లో కాదు. అయినా నాలో ఏం మార్పు రాలేదే ..... కంఠంగాని, కొత్తగా ధ్వనిస్తుందా ?"

ఏమని జవాబు చెప్పను ? తనకు తెలిసే అబద్ధం ఆడుతున్న బావకు 'ఫలానా విషయంలో నువ్వు పొరబడుతున్నావని' ఎలా చెప్పను ?

"మాధవీ! ఒకకథ చెబుతానువింటావా?"

"ఏమిటిబావా?"

"సుందరమైన కొలను. చతుర్దశి రేయి, కొలనునిండా కలువతీగ. పక్కటే పక్క కలువపూచింది. కలువ ఆకుల మధ్య రాజ్ఞిలా వెలుగొందుతున్నది. చంద్రుడు వొచ్చాడు. మధుసూదనుడు. మన్మథుసలాంటి వాడు. అతని పురుషత్వానికి మనసుపడో, భ్రమపడో, కలువ తన జీవితాన్ని,హృదయాన్ని అంకితం చేసింది. ఎన్నెన్నో బాస లాడుకున్నారు. మధురమైన ఆ రేయి వారికి తెలీకుండానే కరిగిపోయింది. తొలి చీకట్లు పల్చబడేవేళ, చంద్రుడు వియోగంతో వేదనపడి ప్రేయసిని గుండెల కదుముకుంటూ, వెచ్చని కౌగిలిలో పరవశించుతూ, "రేపు పున్నమి. నిండు రేయంతా మనదే. రేపటి గురించి నాకోసం ఆగలేవూ ?" అన్నాడు అభ్యర్థనగా.

కాని కలువ యవ్వనం ఒక్క రాత్రేకదూ! ఎంతో చింతిల్లింది. తన ప్రయత్నాలకు మించి శ్రమపడి తమ యవ్వనాన్ని పోగొట్టుకోకుండా కాపాడుకుంది. ఎన్నో మధురపుటూహలు మదిలో చెలరేగుతూంటే, చీకట్లు క్రమ్ముకున్నాయి. కాని పున్నమరేయిని మబ్బులు ముసురుకున్నాయి. కలువ నిలవిలలాడిపోయింది. క్షణక్షణానికి జారిపోతున్న యవ్వనం. కాసింతసేపట్లోనే రేకలు వూడి సరసగర్భంలో కలువవల్సిందే. అంతకు ముందే తన ప్రియుడి దర్శన మవ్వాలని, ఉవ్విళ్లూరింది. కాని దేవుడు మన్నించలేదు. అవతల చంద్రుడు కోట్లలో ఒక్కర్తె అయిన ప్రియురాలు గురించి బాధపడ్డాడో లేదో ..... భగవంతుడికే తెలియాలి. చివరకు కలువ కన్నీరుపాలై, నిలువెల్లా కరిగి సరస్సులో కలిసిపోయింది."

"బాగా ఉంది కదూ కథ." అన్నాడు.

అది ఎవరి గురించి, ఎందుకు చెబుతున్నాడో తనకు తెలిసిపోయింది. తన హృదయము కన్నీరై ప్రవహించింది.

(సశేషం)

---

వస్తే మొదటి తరం (F1)లో అన్నీ ఒక మాదిరి రూపంతోనే కనబడతాయి. నా35వ కథలో మూడో కాలములో రెండోపేరాలో అదే చెప్పేను. ఎరుపూ తెలుపూకుండేళ్లను కలిపితే వాటి సంతానము అన్నీ ఎర్రగానే పుట్టుతాయి. ఇప్పుడు వీటిలో వీటిని కలిపితే ఎనిమిది పిల్లలు (F2) వచ్చాయి అనుకుందాము. ఆ ఎనిమిదింటిలో ఆరు ఎర్రగానే కనబడుతూ ఉంటాయి, రెండు తెల్లగా ఉంటాయి. ఈ తెల్లనాటిని, వాటిలో వాటిని కలిపితే తెల్లరకమే వస్తాయి. వాటిని కలిపితే మళ్ళీ తెల్లరకమే వస్తాయి. ఎనిమిదింటా తెలుపులు ఇవి రెండు అన్నమాట. ఇక ఎర్రగానే కనబడ్డవి ఆరున్నాయే, వాటిలో రెండు అంతరంగికంగా ఎర్ర రకమే, వాటి సంతానం ఎర్రగానే ఉంటుంది. ఎరుపులు అవి రెండన్నమాట. మిగిలిన నాలుగూ ఎర్రగానే కనబడినా వాస్తవానికి (లోలోపల) మిశ్రమ ధర్మాలు గలవి. వాటిలో వాటిని కలిపితే రెండు ఎరుపూ, నాలుగు మిశ్రమాలూ,రెండుతెలుపూతత్వాలున్నవి వస్తాయి. కనుక మొత్తముమీద తెలుపూ యెరుపూ మిశ్రమధర్మాలు, సంతానానికి రెండూ

## రెండూ రెండూ నాలుగు...

14 వ పేజీ తరువాయి

రెండూ నాలుగూ వరబడిని దిగి వచ్చాయన్న మాట అన్నాను. కోనేటిరావుగారు,—పై ఆరు ఒకలాగా రెండు ఒకలాగా కనబడతాయి అన్నానే—ఆ నిష్పత్తి 3:1 మాత్రమే రైటూ, ఈ 2:4:2 తప్పు అంటున్నారు. చివరికి మిగిలేది నేను చెప్పేను. 3:1లో ఆ మూడింటిలో ఒకటి స్వచ్ఛరకమేనా యెను! కనక 1:2:1 నిష్పత్తే మిగిలి అందుతుంది.

ఇక మొట్టమొదట కలిపిన రెండు రకాల లోనూ వేరైన గుణాలు (ఎరుపూ తెలుపులు) బలవంతములు కాకపోతే, (చంద్రకాంత పూలలో) మొదటి తరము ఎరుపూ తెలుపూ కాని నడిమి రంగుగావూస్తాయి. అన్నీ ఒక లాగే ఉంటాయి. వీటిని కలిపితే, ఎనిమిదింటిలో రెండు ఎరుపూ, రెండు తెలుపు, నాలుగునడిమిరంగులోనూ వస్తాయి. మిశ్రగుణము వీటిలో—ఇందాకటివలె గర్భితము కాక—స్ఫుటమైంది. తరవాతి తరాలమీద ఫలితము ఒక్కటే. వీటి నిష్పత్తి 2:4:2. కనుక ఈ విచిత్ర సత్యానికి 'రెండూ రెండూ నాలుగూ' అన్న శీర్షిక యిచ్చాను. నే నేమిటో ఆయనకు కావలసినట్లు లెక్చెరు నోట్సు లాగ చెప్పలేదంటారు కాబోలు కోనేటిరావు గారు. చెవులపిల్లుల్లో, నేను బొమ్మలో అసంపూర్ణ ప్రాబల్యము చూపేనంటారు. కింద అక్షరాలతో రాసినది దృష్టాంతీకరించే బొమ్మ వేశాను. నేను ఆ ప్రాబల్యాల సంగతి చెప్పనేలేదు. "నడిమిరంగుగా ఉంటాయి,.... లేదా అన్నీ ఎర్రవాటుపూతే పూస్తాయి" అని నేను వ్రాయడములో ఇది మజిలీ స్థితి అనే సూచించాను గాని శాస్త్రీయంగా అసంపూర్ణ—, సంపూర్ణ—,ప్రాబల్యాల్ని చెప్ప నుద్దేశించనేలేదు. నా వ్యాఖ్యానము నేను నా చుట్టూ గీసుకున్న గిరుల లోనే ఉంది. వారికి కావలసినట్లు లేదటా, మెండెలు ఆ ప్రయోగాలు వేయలేదటా (చేశాడని నే ననలేదు), శాస్త్రీయముగా తప్పటా, ఈయనకు తట్టనిదటా, ఏమిటో నట! మళ్లీ "2:4:2"గా .... చెప్పకో వచ్చుటా, లోన లక్షణాలనుబట్టి 1:2:1టా! ఎలా అన్వయించుకున్నా సరేనట !

—డాక్టర్

# మౌన కేతకి

సుమిత్రాదేవి

## 2.

"భావా, నీ హృదయాంతరాళం మీద అంతరాత్మ మీద, నీకు నమ్మకం ఉంది కదూ ?"

"ఏం అలా అడుగుతున్నావు ?"

"సరే భావా నేనో మాట చెబుతాను విను ఆరు నూరైనా, నూరు ఆరైనా చంద్రుడు కలువను కలిసి తీరుతాడు. కలిసి తీరాలి కూడా ఎన్నో ఆశలు పెట్టి తీరా అన్యాయము చేసేటంత మూర్ఖుడు కాదు చంద్రుడు."

"మధూ! అర్థం చేసుకున్నావన్నమాట కాని, నేను దీనికి విరుద్ధంగా వినే, నీమీద నాకే కోపం లాంటిది కలిగింది. అయినా మరొక్కసారి చెబుతున్నాను. మధూ! ఈ రొంపిన దిగిన, నన్ను పైకెత్తటానికి వచ్చి, నువ్వూ ఈ రొంపిలోనే దిగబడతా నంటున్నావు. ఆ కళ్ల గురించి నీ జీవితం మార్చుకోటం నాకు బాగాలేదు." తనకు కోపం వచ్చింది "అంటెందుకు. నిన్ను నే పెళ్లాడనని ముఖాముఖీ చెప్పరాదూ ?" అంది కోపంగా.

"మధూ ! పేదకు పెన్నిధి దొరికితే వదులుకుంటాడా ? ఆశతో దానివేపే చూస్తాడు ఓవేపు స్వంతం చేసుకోవాలన్న దురాశ మరోవేపు దానిమీద న్యాయంగా హక్కున్నవా డెవ్వడేనా వచ్చి, తనకు కాకుండా చేస్తాడేమోనన్న ఆదుర్దా అలా అల్లకల్లోలిత మవుతున్నది నా మనసు ఇంకేం చెప్పలేను" అంటూ అక్కడినుండి కదిలిపోయాడు

నేలమీద కర్ర తాటిస్తున్న చప్పుడు, చాలా సేపటివరకు తన చెవుల్లో మారుమ్రోగుతూనే ఉండిపోయింది

తనకు తెలీకుండానే భోజనాల వేళయింది భారతి మళ్లీ వచ్చి పిలవగా మాధవి లేచి వెళ్లింది

తనకు తిందామని లేదు కాని తినకపోతే అమ్మ వూరుకోదు ఏ కొస్తంత దానికైనా హోరుపెట్టుకుని కోపంతో అరుస్తుంది అమ్మకు జడిసి తినటానికుపక్రమించింది

మనస్సెవేపో పోతున్నది

ఎప్పుడూ నవ్వుతూ తుళ్లుతూ, భారతి, బావ, తను, ముగ్గురు తినేవారు.

కాని ఇప్పుడో .. . కాలం మార్పు తెచ్చింది తనొక్కర్తే తింటున్నది

"మధూ !"

"ఏంటమ్మా"

"ఊళ్లోవాళ్ల గొడవతో పడలేకుండా ఉన్నా నమ్మా."

మాధవి కిదేం అర్థంకాలేదు ఆశ్చర్యంగా తల్లివేపు చూసింది.

"కూతురు పెళ్లెప్పుడూ అంటూ ప్రతి వారూ అడగటమే ఇన్నాళ్లూ 'దాని చదువు కావాలి' అని నెట్టుకుంటూ వచ్చాను ఇక నాతరం కాదమ్మా. ఐనా నీ కేదో ఆ డాక్టరేటుదొరికిందటగా .ఇక చదువైనట్లేనా ?"

తను వింటున్నదీ లేనిదీ, అమ్మకు అక్కరలేదు తనను మాటాడనిస్తే చాలు

ఈ ఏడు ఎల్లాగైనా, ఏదీ చెయ్యాలనుకుంటున్నావమ్మా ! చెల్లెలు కూడా పెళ్ళి కెదిగింది సరే కాని సుధూ ."

"ఊఁ" అనక తప్పిందికాదు మాధవికి

"ఆ శ్రీధర్ బాగానే ఉంటాడా ?"

మాధవికి అర్థంకాలేదు 'మధ్యని శ్రీధర్ ప్రసక్తేమిటి ?' అనుకుంది

"ఆఁ అదేనమ్మా నీ పెళ్లి గురించే అడుగుతూంటె నాన్నగారు అన్నివిధాలా నీకు నచ్చిన సంబంధమే చెయ్యాలనుకుంటున్నారు శ్రీధర్ గూర్చి నువ్వు ప్రస్తావించవుగా అందుకని నీకు నచ్చాడో ? లేదో అని" అర్ధాంతరం లోనే ఆగిపోయింది కూతురి ముఖం చూసి

మాధవికి కొంత కొంత అర్థమౌతున్నది తల వంచుకుని అన్నాన్ని కెలుకుతూ ఉండిపోయింది

మౌనాన్ని అదనుగా తీసుకుని మళ్లీ ప్రారంభించింది "ఐనా చదువుకున్న దానికి నీకేమిటే సిగ్గు ? నాసారి ఇటేపు తీసుకు రారాదూ ? అబ్బాయిణ్ణి చూద్దాము "

"అమ్మా !" అని అరిచింది మాధవి దుఃఖం పొంగి వస్తుంటే, కంచంమీదినుండి లేచిపోయింది.

వరండాలో నిస్సహాయంగా నడికిల బడియింది 'భగవాన్ ! ఇదేం పరీక్ష ? నాతో ఆడుకోదల్చుకున్నావా ?" అని అనుకుంది.

అసలు తనకూ శ్రీధర్ కు మధ్య ఇలాంటి సంబంధం కలిపించిన దెవరో అర్థంకావటం లేదు నాన్నకు 'డబ్బు గురించి' అని తెలిసింది కాని, మరే దురుద్దేశాలకు ఇది దారి తీసిచ్చిందని తెలిస్తే, తెలిపేది కాదు

'బావ చనిపోవటానికి కారణం ఇదేనా ?' అన్న సందేహం మబ్బులా ఆలోచనల్ని క్రమ్ముకుంది.

సందేహనివృత్తి కావాలంటే, పరిస్థితులు వివరించగలవారు భారతి ఒక్కర్తే ఇంట్లో అమ్మ ఉండగా ఇవ్వన్నీ నిలువడవు కనుక ఏ పొలం గట్టుకో వెళ్లి తెలుసుకోవా లనుకుంది.

"భారతీ ! సాయంకాలం పొలంవేపు వెడదాం వస్తావా ?" అంది అప్పుడే ఇంట్లో అడుగిడుతున్న భారతివేపు చూసి.

భారతి అటూ యిటూ చూసి 'నేనే ఆమాట చెబుదా మనుకున్నా నక్కా పదే. నాలుగ్గంటలకు వెళ్దాం" అంది

నాలుగ్గంటలవేళ అమ్మకు కనబడకుండా ఇద్దరూ బయల్దేరారు

నిండా ఎగిరే వెన్నులతో, బంగారంగా, పండు ముత్తయిదువలా కదులుతున్న వరి పొలాల మధ్య పచ్చికలో కూర్చున్నా రిద్దరూను

"భారతీ ! బావ చావుకు కారణం చెప్పగలవా ?"

"అదే చెబుదామని పిల్చుకువచ్చా నక్కా !" అంటూ మొదలెట్టింది

"మీ క్లాసుమేటు శ్రీధర్ గురించిన ఉత్తరం వ్రాసేసరికి, అమ్మలో చెప్పలేనంత మార్పు వచ్చింది నాకూ మొదట అంతు పట్టలేదు కాని తర్వాత తెలిసి వచ్చింది. ఎవరు నీ పెళ్లి గురించి అడిగినా "ఆ ఎల్లెటూరి మొరటుబరుల కెవ్వరికివ్వనమ్మా అది డాక్టరీ చదువుతుందాయె అక్కడే కులంవాణ్ణి ఎవర్నో చేసుకోక పోతుందా ?" అనేది ఒక్కోసారి నీ పెళ్లి నిశ్చయమైనట్లే మాట్లాడేది

'బావని చాలా హీనంగా చూడటం ప్రారంభించింది బావది అసలే మెత్తనిమనసు. దేనికీ మనమే అడగాలి ఆకలేస్తున్నా ఇన్నేళ్లుగా ఉన్న ఇల్లే కదా అనుకుని చనువుగా అన్నం పెట్టమని అడగలేదు. అట్లాంటి బావమీద, అమ్మ విసుక్కోవటం

ప్రారంభించింది. కనిపించక బావచేసిన ప్రతి పనికీ సాధించేది."

"ఏం అత్తారిల్లనుకున్నావా? ప్రతి దానికీ నీకో మనిషి కాచుక్కూచోవాలా? నోరెత్తి అడుగలేవా? నాలిక లేదూ?" అంటూ సాధించేది.

"పాపం బావ ఏమీ అనలేక కళ్లల్లో నీళ్లు క్రమ్ముకోగా, గదిలోకి వెళ్లి వెక్కి వెక్కి ఏడ్చేవాడు.

"తల చెడిన మనిషిలా ఇలా ఎన్నాళ్ళు పరా ప్రారబ్ధానికి దాపురించుతావ" నేది.

నాన్నగారు మందలించబోతే, నాన్నను "మీకు తెలీదు మీరూరుకోండి" అనేది. ఏమీ అనలేక నాన్నారు ఊరుకునేవారు.

నేనేమన్నా అంటే "రాలుగాయి, గడ్డాయివి. లోకం తెలిసీ నువ్వు నాకు చెప్పొచ్చావా? గుడ్డు వచ్చి పిల్లనెక్కిరించిందట" అనేది నా తలను మొట్టుతూ. నేను ఏమనేదాన్ని కాదు. బావని సముదాయించటం తప్ప నేనేమీ చెయ్యలేకపోయాను.

ఒకనాడు బావ కాలుకు, పింగాణి కప్పు తగిలి బద్దలయింది.

త్రోవలో అలా పగిలిపోవటం అమ్మడే అప్పు. పైగా ఆనాగా అమ్మ శివమెత్తిన దానిలా లేచింది.

అక్కా! ఎప్పుడూ మన కాళ్లవద్ద పడి ఉండే కుక్కనైనా అంటామో లేదో అన్నిమాటలు అంది.

ఆనాటి బావ బాధ వర్ణనాతీతం. గదిలో తలుపేసుకు కూర్చున్నాడు. గంట, రెండు గంటలు అయినా తలుపు తియ్యలేదు.

నాకు గాభరావేసి, తట్టి పిలిచాను. బావ పసిపిల్లవాడిలా ఏడుస్తున్నాడు. ఏమని వూరడించను? మెల్లిగా ప్రక్కన కూర్చుని కన్నీరు తుడిచాను.

"బావా! ఏదో కోపంలో అన్న దానికి నువ్వింతగా ఏడవ్వాలా" అన్నాను.

"నాకు తెలుసమ్మా!" బాధగా మూర్ఛిల్లింది బావ హృదయం. "కాని, నాకే ఒక్కొక్కప్పుడనిపిస్తుంది 'నాకీ జీవితం ఎందుకు?' అని. వ్యర్థంగా కుక్కగొడుగులా కృశించిపోవటం తప్ప, మరోటిలేని, అర్థంలేని నిరర్థకంగా బ్రతికే నా బ్రతుకుమీద నాకే అసహ్యం వేస్తుందమ్మా!

ఎన్నో కలలు కనేవాణ్ణి. ఏమేమో అవుతా ననుకున్న పసి హృదయంలోని ఆలోచనల్ని మొగ్గలోనే త్రుంచివేశాడు. భగవంతుడు నన్ను మరింత పసివాణ్ణిగా చేసి అమ్మనూ నాకు దూరం చేశాడు.

నాదనుకున్న మాధవి .. 'నీకు నేనిచ్చిన స్మృతులు మాత్రమే నీవం''ది. ఇక నేను, ఇక నేను, ఏ అండ చూసుకుని ఈ అంధకారమయమైన జీవితాన్ని ఇలా కాల ప్రవాహంలో ఈదాలి? మానవుడికి ఎన్నో కోర్కెలుంటాయి. ఆ కోర్కెలంతమైన నాడు చావే శరణ్యం. లేదా చచ్చిననాడే ఆ కోర్కె లంతమౌతాయి. వాడిన పువ్వులాంటి ఈ బ్రతుకును ఇంకెన్నాళ్లు కొనసాగించమమ్మా!



నిరాశా నిస్పృహలు కమ్ముకున్న జీవితంతో, కొడిగట్టిన ఆశాజ్యోతిని మసి రాల్చి నూనె వేసి కాంతివంతం చేసింది మధు. కాని, ఎంతకాలమని ఇలా వెలుగులేని దీపాన్ని భద్రపరచుకోవాలి? చెప్పమ్మా నువ్వే చెప్పు. ఇట్టి పరిస్థితుల్లో నేను బ్రతకడం భావ్యమే నంటావా?" అన్నాడు నా చేతులు పట్టుకుని.

నాకూ, కన్నీ రాగింది కాదు. ఆక్షణాన నీమీద ఎంతో కోపం వచ్చింది. నేను కూడా నువ్వు శ్రీధర్‌ను చేసుకుంటావనే అనుకున్నాను. అమ్మ వైఖరినిబట్టి అలా అనుకోవాల్సి వచ్చింది.

బావ దైన్యత చూస్తుంటే నా హృదయం కరిగిపోయింది. "బావా, నీకు తోడుగా నేను నిల్చిపోనా?"

"వద్దు భారతి" అన్నాడు బాధగా. "పండంటి జీవితాల్లో నిప్పులు రాల్చటం కాదు, నా ధ్యేయం. ఎన్నాళ్లిలా పరాధీనుడిగా బ్రతకాలనే వేదనే తప్ప, మరే కోరికా, వాంఛ లేదు. ఈ పండుటాకులాంటి జీవం ఏనాటి పెనుగాలికో, ఏ కాలపు ప్రవాహ వేగానికో తట్టుకోలేక కొట్టుకుపోతుంది. దాన్ని ఏ ఆశతో దరిచేర్చుకుంటానమ్మా?

మిమ్మల గూర్చి కోటి కలలు కంటున్నాది మా అమ్మ. ఆ కలల నన్నింటినీ నట్టేట్లో త్రోసివెయ్యాలని విఫలురాల్నైంది మధు. ప్రవాహంలో కొట్టుకుపోతున్న నేను అంతిమ యాత్రకే తయారుకానున్న నాకు, మధు పోపూచికపుల్ల నందించింది. ఆ ప్రవాహ వేగాని కది చాలదని తెలిసి కూడా పట్టుకున్నాను. అదీ మొదటికే వచ్చింది.

అయినా, నిన్నెప్పుడూ చూసినా నా చెల్లెలుగానే కనిపిస్తావు. అంతమాత్రపు అను

లాగం ఇలాంటి దీనుడికి, ఈ అనాథకు వాలమ్మా'' అనేవాడు.

నాకేమీ అర్థంకాకపోయేది. ఏమీ చేయ టానికి పాలుపోలేదు. క్రమంగా బావ అన్నం తీసుకోవటం మానేసాడు. రోజుకి ఒకేసారి తినేవాడు. అదేమంటే, ఎప్పుడూ కూచునే ఉంటే నాకు అరగటం లేదమ్మా' అనేవాడు.

ఓ రోజు నీకు ఉత్తరం వ్రాయాలనిపిం చింది. ఉత్తరం తెప్పించాను. ఏమని వ్రాయాలో. ఎలా మొదలుపెట్టాలో నాకు తెలియలేదు. బావ నడిగాను.

బావ క్షణకాలం మాట్లాడలేదు.

''భారతీ ! నామీద నీకే గౌరవభావ మున్నా ఆ ప్రయత్నం మానుకోమ్మా'' అన్నాడు.

# మూసిన కిటికీ

"ఎందుకు బావా ?''

''నా గురించి మాధవికి వ్రాయాలను కుంటున్నావు కదూ ?'' నేను నిరుత్తరురాల నయ్యాను. ''నా గురించి క్షేమంగా ఉన్నానన్న' ముక్క తప్పించి మరేమీ వ్రాయాలనుకున్నా నేను చనిపోయానని ముందు అనుకుని, తర్వాత వ్రాయమ్మా'' అన్నాడు.

అలా బావ నా చేతులు కట్టివేసి నప్పటి నుండీ, నా మనసెంతో ఆరాటపడేది. వ్రాద్దామా వద్దా అన్న సందిగ్ధంలో పడగా ఎప్పుడూ బావ మాటకే విజయం చేకూరేది. వచ్చాక చెబుతానులే అని సరిపెట్టుకునే దాన్ని.




కొన్ని రోజులకు బొత్తిగా అన్నం మా నాడు. రాత్రివేళ పాలు మాత్రం తీసుకునే వాడు. నాన్నగారు కానీ, నేను గానీ ఎంత పట్టుబట్టినా అన్నం ముట్టేవాడు కాదు అమ్మ ముభావంగానే ఉండిపోయేది.

ఓనాడు 'అత్తయ్య ఫోటో ఉంటే ఇవ్వ మన్నాడు. ఎందుకో అనుకుని మనింట్లో ఉన్నది బావకు అందుబాట్లో ఉంచాను.

ఎప్పుడూ ఫోటో వద్దే కన్నీరు కార్చు తూనో, లేదా గుండెలకు హత్తుకునో ఉండి పోయేవాడు.

చనిపోయేనాటి రాత్రి నాకు బాగా జ్ఞాపకం రాత్రి మంచినీళ్లకని లేచాను. బావ గదిలోంచి గొణగటం వినిపించింది. సద్దు చేయకుండా బావ గదిలో నించున్నాను.

ఎడంచేత్తో వాలిపోతున్న తల నాపుతూ కుడిచేత్తో అమ్మ ఫోటోను హత్తుకుని ''అమ్మా ! నన్నెందుకు కన్నావమ్మా. కన్న కొద్ది రోజుల్లోనే నాన్నను పోగొట్టుకున్ని నన్నూ, నిన్నూ అనాథల్ని చేసిన, ఈ నిర్భా గ్యజీవిమీద మమత ఎందుకు నశించలే దమ్మా? నోరువిప్పి మాట్లాడని నీ మూగ హృదయంలో ఎన్నో భావ వీచికలు ఉన్నా యని, నాకు తెలుసు. ఎంతో భవిష్యత్తు కొడుకుమీద పెట్టుకుని అన్నయ్య ఇంటికి వచ్చావు. కానీ అవన్నీ నా కళ్లతోనే కరిగి పోయాయమ్మా !

మూగ చిత్తరువులాగా అన్నీ మనసులో పెట్టుకుని, అత్తయ్య సూటి పోటి మాటలు కూడా సహించింది ఈ కళ్లులేని కబోది కోసమేనా ? ఏం చూసుకుని నామీద ఆశలు పెంచుకున్నావమ్మా ? చచ్చేప్పుడు కూడా నా బాధ్యత మరొకరికి అప్పజెప్పి పోయావే ! నీ కన్న కడుపు మమత నేమని చెప్పాలి? కాని, అంతా నీలా, అమృతమూర్తు లుంటారా ? లోకంలో మాటలకు చేత లకు ఎంతో తేడా ఉంటుందని లోక జ్ఞానంలేని నీకు తెలీదేమో.

చచ్చేప్పుడు కూడా ప్రశాంతంగా చావ కుండా, కన్న కొడుకుమీది బెంగతోనే చచ్చావే .....

నా చావే మొదట జరగాలని కోరుకున్నా నమ్మా ! హాయిగా.....చల్లదనాన్నిచ్చే నీ తొడపై, నిద్రపుచ్చే నీ ఒడిలో, నన్ను నువ్వు నిమురుతుంటే శాశ్వతంగా, ప్రశాంతంగా నిదురపోవా లనుకున్నానమ్మా ! కాని ఈ దురదృష్టవంతుడికి అంత అదృష్టం కూడానా .... బహుశా నేను ఆ నిర్భాగ్యపు

కొంతకాలం బాగా ఆలోచించా: అందుకనే నిన్ను ముందు తీసుకెళ్లాడు భగవంతుడు. నేనూ నీతోపాటే వస్తాను. మనిషికి, మమతకూ హృదయానికి, మనస్సుకు చోటులేని ఈ ప్రపంచంమీద వేగటం పుట్టిందమ్మా. అక్కడైనా నీ యీ గ్రుడ్డి కొడుకుని కన్న కనిపెట్టుకు వుంటావో లేదో...'' అంటూనే నిక్కమీదికి ఒరిగిపోయాడు.

నాకు భయంవేసిం దక్కా. ఎంత పిలిచి వినా పలకలేదు. కదిపినా కదలలేదు. నాకు మరింత గాభరావేసి, అమ్మనూ, నాన్ననూ లేపాను.'

భారతి కంఠం దుఃఖోద్వేగంలో పూడుకు పోయింది. క్షణంపాటు మాట్లాడలేక పోయింది. చాలాసేపటికి గొంతు పెకల్చుకుని "చాల పాపమా అక్కా!'' అంది.

## మనసైన కీర్తి

స్తబ్దంగా వింటూ వుండిపోయింది.

"తర్వాత నీకు ఉత్తరం వ్రాద్దామను కున్నాను. వారోజు ఎవ్వరూ లేని సమయం చూసి, నీకుం వ్రాద్దామని కార్డు ముందు పెట్టుకున్నాను. గబగబా వ్రాస్తున్నాను. అంతలోకే అమ్మ వచ్చింది. గాభరాగా, దాస్తున్న ఉత్తరం లాక్కుంది. ఎవరికో చదివించుకుంది కాబోలు. ఇంటికొచ్చి నాకు బాగా దేహశుద్ధి చేసింది. మళ్లీ ఉత్తరం వ్రాస్తున్నట్టు కంట బడితే, తోలు వలుస్తానంది. అందువల్ల వ్రాయలేకపోయానక్కా'' అంది బలబల కన్నీరు రాలుస్తూ.

పాలేరు రంగడు అప్పుడే వచ్చాడు. "మా చిక్కడున్నారా అమ్మగారూ! నాన్న గారు మీకో సిరింపి వెదుకుతున్నారు చదవండి'' అన్నాడు.

"భారతీ!'' అంది మాధవి. "అలా వాపోవు పిచ్చీ'' అంది. ఎందుకో తనకు మళ్లీ వకసారి ఆ బిడ్డడు పోయిన్నట్టుగా అనిపించింది. అమాంతం నెత్తికి అంది కూడా.

"అదేం స్వతహా... మాధవమ్మ గారూ! మీ వస్త్రదంబాన సస్పన్నాడే నిజం పూని ఎందుకుపోయిందమ్మా. పిచ్చి లిద్దరి కాదు. సన్నాలివి కాదు. అదేదో జగ మంతుడికే తెలియాలి. నాన్నగారు కొత్త యింటాడు'' అన్నాడు రంగడు.

బాధగా నిట్టూర్పు విడిచింది.

బాధ వ్యతలన్నీ తన చుట్టూ నుండి వక్కొక్కటే తొంగిపోతున్నాయి.

"భగవాన్! ఇదేమిటి'' అనుకుని ఇంటి వైపు నడిచింది.

అసలు భగవంతుని శీలంటే ఏమిటి? వేటిని శీలంగా పరిగణించాలి. వేటిని పరిగణించకూడదు? భగవంతుణ్ణి హృదయపూర్వకంగా నమ్మి న్యాయాచరణలో కాలే సంతు కూడా పొల్లు పోనీయని వారికి భగవంతుడు అన్యాయం చేస్తే దేనికని? అసలు భగవంతు డనేవాడు ఉన్నాడా? ఉంటే అతనికి దివ్య చక్షువు ఉందనీ కోపంలో ఎంతవరకు నిజం ఉంది. ఆలోచించిన కొద్దీ మాధవి అం, హృద యం, బరువెక్కిపోగాయి. ఎంగిలి కమ్ముకు రాపోగింది.

మాధవికి రెండు కళ్లు కనిపించాయి. తీక్షణంగా చూస్తున్నాయి. ఎర్రబడిన ఆ కళ్లలో ... ఆ దుఃఖ్ఖంత్వం క్రింద ఏదో అమాయకత్వం దాగివుంది. కళ్ళ వెనుక దాగి, అత్తయ్య కనిపించింది. కనీసం అప్పుడేనా పలుకలేదు. నమ్మినవాడి న్యాయం యించితే, వాడు ద్రోహం చేస్తే, చూపి దీనమైన చూపులు, చేతకానితనం వల్ల పెరుగుతున్న కోపపు జ్వాలలు, ఆ కళ్లలోంచి మాధవిని ప్రశ్నించాయి.

జీవన సంగ్రామంలో తోడు కావాలి. ప్రతి మనిషికీ ఆదర్శాల అవసరమెంతో మనిషికి ఆదర్శాలా అంతే. అనుకున్న ఆదర్శాలను ముందుకు నడిపిస్తూ, తనని



కొత్తదనం, పాతదనం!
—ఫోటో: ప్రభాకర్, మహబూబ్.

అర్థం చేసుకోలేని అంతర్యాల మధ్య మెదులుతూ పోరాటం సాగించింది....

**ఫలితం.....**

విజయం మాత్రం కాదు.

క్రమంగా కరిగిపోయాయా కళ్ళు. కాల ప్రవాహవు తాకిడికి కరిగిన చెలియలి కట్టలా విరిగిపోయింది. మెత్తని ప్రవాహము అత్తయ్యను కోసేసింది. తనలో కలుపుకుంటూ పోయింది.

పోతూ పోతూ, తన స్మృతుల చిహ్నాన్ని ఇంకా మిగుల్చుకున్నానే అన్న సంతృప్తితో ఆరని పెదాలు తడుపుకునే తడిలా అంటి పెట్టుకున్న కోరికలతో పోయింది.

చివరికి ఆ స్మృతులు .... ఆ సంతృప్తి కూడా .... మాధవి ఆలోచించలేకపోయింది.

బావ చావుకు తనెంతవరకు కారకురాలు ? అన్న ప్రశ్న మరి మరి వేధించ సాగింది.

బావ గురించి తనెంతో త్యాగం చేద్దామనుకుంది. కొడిగట్టుకుపోయిన దీపంతో — నుసి రాల్చి ప్రజ్వలితం చేసి—ఇల్లును ప్రజ్వలితం చేద్దామనుకుంది.

తనకు చిన్నప్పటినుండీ బావంటే, అదో అభిమానం. ప్రేమకు శరీరాల ముఖ్యతే కాక హృదయాల ప్రాముఖ్యత ఇవ్వాలనుకుంది. కాని తన్ను తన ఆశలను, తమ జీవితాలను బాప సబ్బెట్లో కలుపుకున్నట్లు చేసాడు.

బావ .... కొడిగట్టి .... చివరకు బలవంతంగా ఆరిపోయిన జీవితం.

అబ్బ ! బావను తను మానసికంగా ఎంత చిత్రవధ చేసిందో .... ఏ ఆశలు లేని ఒక స్వచ్ఛమైన దర్పణంలాంటి హృదయంలో తన ముద్ర వేసింది. చివరకు, అది బావకు దొరకదన్న నాడు బావ ఎంత బాధపడ్డాడో ....భారతితో ఆమాట అంటూంటే బావ హృదయం ఎంతగా దహించుకుపోయిందో .... అన్నేళ్ళుగా బావను హింసించి చంపింది తనే కాబోలు ....

తప్పెవరిది ?

లోకానికే భిన్నమైన దేదో చేసి చూపించి తీరాలని పట్టుబట్టి లోకానికి భిన్నంగా నడవబోయిన తనదా ? లేక తనను పూర్తిగా అర్థంచేసుకోలేని బావదా?

ఏమో .... అది సర్వాంతర్యామికే తెలియాలి.

మగతలోనే నిద్ర పట్టేసింది.

ఏదో లోకం .... ఎవరెవరో కనిపించారు. తనూ, ఎవరి గురించో వెదుకుతున్నది. ఎంతకూ కానరావటంలేదు.

వెనకనుండి ఎవరో కళ్లు మూసారు. చల్లని స్పర్శ .... బావేనా .... అనుకుంది. ఇదంతా భ్రమ కాదుగదా అనుకుంది.

లేదు ... తన బావే ..... ఆశ్చర్యం! పద్మపు రేకుల్లాంటి కళ్ళు. ముచ్చటగా మెరిసే కృష్ణ పటలం. తనను వడిలోకి తీసుకుంటున్నాడు.

అబ్బా ! బావ వడి ఎంత వెచ్చగా ఉంది. ఎంత సుఖం ఉంది. కష్టాలు, బడలిక కరిగింపజేసి, ఆనందం నింపే స్పర్శబావది.

అలాగే .... తను అలా యుగాలపాటు గడిపేస్తే ....

'ఎందుకు బావా నన్నిలా వదిలేసి వచ్చావు ?' అని అడుగుతున్నది.

బావ మాట్లాడ్డంలేదు. వాడిన కలువలాంటి ముఖంమీద చిరు చెమట ముత్యాల్లా మెరుస్తున్నది. బావ పెదాలాడిస్తున్నాడు. కాని తనకు వినపడటం లేదు. బావ క్రమంగా కర్పూరంలా కరిగిపోతున్నాడు. కాలరాత్రిలాంటి నల్లటి చీకట్లోకి .... తనవేపే దీనంగా చూస్తున్నాడు లాక్కొమ్మని. తనూ ప్రయత్నించుతూనే ఉన్నది. కాని బావ చివరికి చీకట్లో కలిసిపోయాడు.

కిటికీ తలుపులు 'బడాలున' కొట్టుకుని మాధవి తెలివికి వచ్చింది.

ప్రగుడ్డి వెన్నెల .... పెనుగాలి వీచిందేమో.... మల్లెపొద పందిరి నుండి పట్టు దప్పి క్రింద పడిపోయింది. మామిడి చెట్టుకు తనెంతో ప్రేమతో ప్రాకించిన మాలతీ మాధవం నేల కరచుకుపోయింది.

సన్నగా జల్లు పడటం మొదలెట్టింది.

మాధవి కిటికీ మూసివేసింది.

ఆవిడ హృదయం కూడాఅలానే ప్రేమావహితమై మూసుకుపోం దేమో.... ●




సొగసైన
కురులు

రీటా

...జుట్టును పెంచుతుంది

ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి.




ఏటో కంపెనీ, మద్రాసు 1

R-22.TG

రిజిష్టరు. నెం 3174 ✦ స్థాపితము 1938.

అసలు బంగారు రేకు కవరింగు చేయబడిన

శ్రీ స్వరతి ఆభరణములు

అందమునకు ✦ గ్యారంటీకి మాప్రత్యేకత



కేటలాగు ఉచితం.

శ్రీ స్వరతి గోల్డు కవరింగు వర్క్స్

రాత్రులందు చదవండి

2 పుస్తకముల సెట్టు రు 2-50

కొక్కోక శాస్త్రము 84 ఆసనములు

(చిత్ర పటములతో) సుహాగ్ రాత్

ఒక్కొక్క పుస్తకం రు. 1—50

పోస్టేజి ప్యాకింగు అదనం.

ARAHANT BOOK DEPOT.,

26, ALIGARH (U.P.)